# ప్రజాపక్షం

# జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 26 జనవరి , 2026 | పేజీలు : 05


## జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఆదివారం ర్యాలి, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి పాఠశాల, కళాశాల విద్యార్థులతో సబ్ కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది విద్యార్థులచే ర్యాలిని సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ ప్రారంభించి ర్యాలిలో పాల్గొన్నారు. ర్యాలి కార్యాలయం వద్దకు చేరుకోని ర్యాలిలో పాల్గొన్న ప్రజలు, రెవెన్యూ, విద్యాశాఖ విద్యార్థులతో తహసీల్దార్ పి.శ్రీనివాస్ ఓటు వినియోగం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ మాట్లాడుతూ ఏ ఎన్నిక జరిగిన ఓటు సద్వినియోగం చేసుకోవాలని, సుపరిపాలకులను ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ధర్మానాయక్, సీనియర్ అసిస్టెంట్ ధర్మానాయక్, జూనియర్ అసిస్టెంట్ ఎండి.జమాల్, హెచ్డబ్లువో ఎండి.జానిమియా, ఆర్ఐ రామకృష్ణయ్య, ఉపాధ్యాయులు కృష్ణకాంత్నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పుల్లెంలలో జాతీయ ఓటర్ల దినోత్సవం

**ప్రజాపక్షం/చండూరు:** మండలంలోని పుల్లెంల గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం గ్రామ పంచాయితీ పాలన అదికారి రమేష్ ఆద్వర్యంలో మహిళా ఓటర్లకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేయడంతో పాటు ఓటర్లకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన సర్పంచ్ ముక్కాలముల వెంకన్న ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళా ఓటరుకు బహుమతులను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ సిహెచ్ ఊషయ్య , బూత్ స్థాయి అధికారులు , యువ ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.



## మహిమాన్వితమైన మందిరం శ్రీ త్రిశక్తి మహా గాయత్రి మందిరం

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఎంతో మహిమాన్వితమైన మందిరం శ్రీ త్రిశక్తి మహా గాయత్రి మందిరం అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీ సంతాన నాగేంద్ర స్వామి సహిత త్రిశక్తి మహా గాయత్రీ మందిరానికి వరంగల్ హైదరాబాద్ హైవే నుండి ఆలయం వరకు రోడ్డు పనులకు అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రోడ్డు వేసే పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందని భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి అన్నా రు. అదే విధంగా ధ్యాన ప్రస్థానం వరకు రహదారి నిర్మాణానికి మున్సిపల్ కమిషనర్ సూచనలు తీసుకుని కాంట్రాక్టర్కు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. శ్రీ దివ్యజ్ఞాన గురూజీ చే ఎమ్మెల్యే ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా దివ్యజ్ఞాన గురూజీ మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులు తీసుకున్న ప్రధాన రహదారి నుండి దేవాలయాల వరకు రహదారి నిర్మాణాలకు ఆదేశాలు ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. దీనితో భక్తులకు ఇబ్బంది పడకుండా ఈ రెండు దివ్య మందిరాల వరకు సులువుగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు చందుపట్ల వెంకటేశ్వరరావు, అధ్యక్షులు డాక్టర్ కే.రాధాకృష్ణమూర్తి, గౌరవ సభ్యులు భాస్కరరావు, జయంతి, దివ్యజ్ఞాన గురూజీ శారద, ఆకవరం రమేష్, శ్యామ్ పాల్గొన్నారు.



## మాసాయిపేటలో వైభవంగా పోచమ్మ తల్లి పండుగ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో పోచమ్మ తల్లి పండుగ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో, మంగళ హారతులతో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. మాసాయిపేట గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు, డ్రైనేజీ, సిమెంట్ రోడ్ల వంటి పనులకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



## క్రీడాకారులను ఉత్సాహపరిచిన సబ్ కలెక్టర్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్లియో స్పోర్ట్స్ స్టేడియంలో ఆదివారం టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో క్రికెట్ ఫైనల్ గేమ్ జరిగింది. క్రీడలకు ముఖ్య అతిధిగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్అమిత్ ఆడి క్రికెటర్లను ఉత్సాహ పరిచారు. టీఎన్జీవోస్ మిర్యాలగూడ ద్వితీయ స్థానంలో నిలిచారు. రెవెన్యూ టీంలో అనిల్, టి.రామకృష్ణ, అఖిల్, సతీష్లు, టీఎన్జీవోష్ రన్నర్ సైదులు గంగపుత్ర, నారాయణస్వామి, మధుసూదనచారి, జానిపాషా, అజీమొద్దిన్, కృష్ణ, రాహుల్, రామకోటి, వేణు, రంజిత్, సంతోష్, నవీన్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రథసప్తమి వేడుకల్లో భాగంగా ఆదివారం తెల్లవారుజామున ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అడవిదేవులపల్లిలో అతి ప్రాచీనమైన బౌద్ధమగుళ్లలో వెలిసిన సూర్యనారాయణ స్వామిని దర్శించకోని పవిత్ర కృష్ణానదిలో స్నానం ఆచరించి స్వామివారి అభిషేక పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళ అనుమానాస్పద మృతి





**ప్రజాపక్షం/హాలియా:** మండల కేంద్రమైన హాలియాలో సుంకిరెడ్డి అనసూయమ్మ(65) అనే వృద్ధ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది.సంఘటనకు సంబంధించిన వివరాలు స్థానికులు తెలిపిన ప్రకారం హాలియాకు చెందిన సుంకిరెడ్డి అనసూయమ్మ గత కొన్నేళ్లుగా హాలియాలోని రెడ్డి కాలనీలో నివాసం ఉంటుంది.అనసూయమ్మ నిత్యం కూలి పనులు చేస్తూ వచ్చిన ఆదాయంలోనే కొంత పొదుపు చేసుకునేదని స్థానికులు తెలిపారు. పొదుపు చేసిన సొమ్మును స్థానికంగా తెలిసిన ఒక వ్యక్తికి చిరు వ్యాపారం చేసుకునేందుకు అప్పుగా ఇచ్చినట్లు తెలిసింది. తీసుకున్న అప్పును తిరిగి చెల్లించమంటూ అనసూయమ్మ ఆ వ్యాపారిని పలుమార్లు అడగడంతో అతను ఆమెపై కక్ష పెంచుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే శనివారం ఉదయం అనసూయమ్మ పనికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా ఆమె సెల్ ఫోన్ ఒక కాల్ రావడంతో ఆమె ఫోన్ తీసుకొని బయటికి వెళ్లినట్లు ప్రత్యక్షంగా చూసిన స్థానికులు కొందరు చెప్పారు. దీంతో ఉదయం వెళ్లిన అనసూయమ్మ సాయంత్రం వరకు కనపడకపోవడంతో ఆందోళన చెందిన బంధువులు ఆమె కనబడడం లేదంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.దీనితోపాటు శనివారం అనసూయమ్మ కనబడటం లేదంటూ సోషల్ మీడియాలో ప్రచారం కూడా జరిగింది. బంధువులు ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించిన పోలీసులు హాలియాలో ఉన్న సిసి ఫుటేజీలను పరిశీలించారు.ఈఫుటేజీలో అనసూయమ్మ ఒక షాపులోకి వెళ్లినట్లు నిర్ధారణ అయింది. అనసూయమ్మ వెళ్లిన షాపు యజమానిని పోలీసులు విచారించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. స్థానికులు మాత్రం సదరు అప్పు తీసుకున్న వ్యాపారి అనసూయమ్మ ను కిరాతకంగా చంపి ముక్కలు చేసి వాటిని సంచిలో తీసుకువెళ్లి ఎడమ కాలువలో వేసినట్లు ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతుంది. దీనిపై పోలీసుల వివరణ కోరగా అనసూయమ్మ కనపడటం లేదంటూ తమకు ఫిర్యాదు వచ్చిన మాట వాస్తవమని దానిపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నామని ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపారు. సిసి ఫుటేజ్ల ద్వారా,డాగ్ స్క్వాడ్స్ ఉపయోగించి పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. అయితే అనసూయమ్మ బంధువులు మాత్రం ఆమె వద్ద అప్పు తీసుకున్న వ్యక్తిని ఆమెను చంపి ఆమె శవాన్ని కనిపించకుండా చేశాడని ఆరోపించడం గమనార్హం.

## తాటి వనంలో కల్లు రుచి చూసిన బీర్ల అయిలయ్య

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** మండలంలోని దాతారుపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పర్యటించారు. గౌడ కులస్తులు తమ వృత్తిలో భాగంగా తాటి చెట్ల వద్దకు వెళ్లేందుకు వీలుగా, వారి విన్నపం మేరకు ఇటీవల మరమ్మతులు చేసిన రోడ్డును ఆయన స్వయంగా పరిశీలించారు. సంప్రదాయ పానీయం ఎమ్మెల్యే రాక సందర్భంగా దాతరపల్లి గౌడ సంఘం నాయకులు, గీత కార్మికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో తాటి వనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, గౌడన్నలు అందించిన తాజా తాటి కల్లును స్వీకరించారు. గీత కార్మికులతో కలిసి కాసేపు ముచ్చటించిన ఆయన, వారి జీవనశైలిని అడిగి తెలుసుకున్నారు. వృత్తిదారుల సౌకర్యార్థం రోడ్ల నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మంగ సత్యనారాయణ, నాయకులు కాల్నెభాస్కర్, రాజలింగం పాల్గొన్నారు.





## దోమల నివారణకు చర్యలు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** గ్రామంలో దోమలతో విషజ్వరాలు ప్రబలకుండా ఉండేందకు ముందుస్తు జాగ్రత్తగా గ్రామంలో దోమల నివారణకు చర్యలకు చేపట్టినట్లు సర్పంచ్ అరుణ రమేష్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గారకుంటతండాలో దోమల మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం తమకు అత్యంత ముఖ్యమని, దోమల వల్ల వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించేందుకు గ్రామ పంచాయతీ తరుపున నిరంతరం చర్యలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ సర్పంచ్ మంగతి సైదానాయక్, ఉప సర్పంచ్ గౌతమి సుధాకర్, వార్డు మెంబర్లు జయరాంనాయక్, జలేందర్, ఝాన్సీబాయి, సురభి సైదులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకురాలికి జ్ఞాపకార్థ కూడిక




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పట్టణంలోని గోవిందాపురం 9వ వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త చిలకబత్తిని జయరాజు తల్లి చిలకబత్తిని కోటమ్మ ఇటీవల కాలధర్మం చేయగా ఆదివారం ఆమె 11వ రోజు జ్ఞాపకార్థ కూడికను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిలకబత్తిని ధనుంజయ్, పాలడుగు సౌజన్య, గిన్‌రెడ్డి, వెంకటరెడ్డి, మేళ్లచెర్వు ముక్కంటి, దొంతగాని జగన్, పోతుల జ్ఞానాయ్య, వెంకటేశ్వర్లు, రాములు, వెంకటనర్సు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిటీ హాల్ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పట్టణంలోని సంజీవయ్య కాలనీలోని ఎస్సి ఫంక్షన్ హాల్‌కు ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి అంచలంచెలుగా గ్రామ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో పెండింగ్లో ఉన్న సమస్యలన్నీ భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో అంచలంచలుగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ గోలి నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు పాశం కవిత మైపాల్, ఆకుల రాజ్యలక్ష్మి రవీందర్, కాలనీ సభ్యులు పొట్ట నరసింహ, పొట్ట నవీన్, పొట్ట వెంకటేష్, పాశం బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలి

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్**



**ప్రజాపక్షం/కోదాడ:** బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం మున్సిపాలిటి పరిధిలోని 12వ వార్డులో బిఆర్ఎస్ సమన్వయ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తన హాయంలో కోదాడ పట్టణాభివృద్ధికి అనేక కీలక చర్యలు తీసుకున్నామని, దాదాపు ఎనిమిది వార్డుల మీదుగా ప్రమాదకరంగా ఉన్న 33 కేవి విద్యుత్ లైన్‌ను గత పాలకులు పట్టించుకోకపోవడంతో ఆ లైన్ కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అధికారులతో చర్చించి 33 కేవి విద్యుత్‌లైన్‌ను తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపర్చిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పయిడిమర్రి సత్యబాబు, షేక్ నయీం, సంగిశెట్టి గోపాల్, సంపెట ఉపేందర్‌గౌడ్, కర్ల సుందర్‌బాబు, 12వ వార్డు ఇన్‌ఛార్జి గొర్రె రాజేష్, ఎండి ఇమ్రాన్, చలిగంటి వెంకట్, కాసాని మల్లయ్య, జానీ, చీమ శ్రీను, చీమ నరేష్, చింతల లింగయ్య పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని, 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు తప్పని సరిగా ఓటు నమోదు చేసుకోవాలని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ వరకు విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, అధికారులతో కలిసి ఓటుహక్కు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన పౌరహక్కుల్లో ఓటుహక్కు ఒకటని, ప్రజాస్వామ్య భారతదేశంలో అత్యంత ప్రాధాన్యం ఓటు హక్కుకు ఉందన్నారు. ఓటుహక్కు ద్వారాప్రజలు తమకు ఇష్టమైన వ్యక్తులను ఎన్నుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బండ కవితారెడ్డి, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, డిప్యూటి తహసిల్దార్ నాగేందర్, బిఎల్‌వోలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు



**ప్రజాపక్షం/అర్వపల్లి :** విశ్వకోటికి వెలుగును ఇచ్చే సూర్యభగవాన్‌నికి అలంకరించి చేసే పండగ రథసప్తమి సందర్భంగా మండలంలోని తిమ్మాపురం గ్రామ శివారులో గల శ్రీసూర్యనారాయణ క్షేత్రంలో రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వామివారి ఆలయ పరిసరాల చుట్టూ ఆధ్యాత్మిక శోభతో కలకలలాడింది. ఆదివారం కావడం మరోవైపు సూర్యనారాయణ స్వామి జయంతి కావడంతో దేవాలయంలో ఆదినారాయణుని నిజరూపాన్ని చూసి తరించేందుకు భక్తజనమంతా విశేషంగా తరలివచ్చారు. తెలంగాణలో వెలిసిన సూర్య క్షేత్రం ఈ ఒక్కటే కావడంతో రాష్ట్రంలోని పలు గ్రామాల నుండి భక్తులు స్వామివారిని దర్శించడానికి బారులు తీరారు. సూర్యోదయం ముందుగానే పూజలు నిర్వహించి స్వామి వారికి మహిళలు హారతులు ఇచ్చారు. మహా క్షీరాభిషేకం సేవ కన్నుల పండుగగా ప్రారంభించారు. నాగారం సిఐ నాగేశ్వర రావు పర్యవేక్షణలో అర్వపల్లి ఎస్ఐ ఈట సైదులు ఆధ్వర్యంలో పోలీసులు మహిళా భక్తులకు, ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## లక్ష గాయత్రి మహాయజ్ఞం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో మార్కండేశ్వర స్వామి 49వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం లక్ష గాయత్రి మహా యజ్ఞం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శివ పంచాయతన యజ్ఞం మహిళలచే కుంకుమార్చన లక్ష పుష్పార్చన నిర్వహించారు. గాయత్రిధారణ కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులు ఆలయ ప్రాంగణంలో కిక్కిరిసిపోయారు. ముఖ్యమైన శ్రీ భద్రవతి భావనాఋషి కళ్యాణం రాత్రి వేద శాస్త్రోక్తంగా కనుల పండువగా నిర్వహించారు. వందకు పైగా కళ్యాణకర్తలు పాల్గొని తరించారు. జిల్లావ్యాప్తంగా తరలివచ్చే భక్తుల కోసం అన్ని సౌకర్యాలను ఆలయ ధర్మకర్తలు ఏర్పాటు చేశారు. దేవాలయ చైర్మన్ డా.సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి యాదగిరి పాల్గొన్నారు.



## ఆరోగ్యమే మహాభాగ్యం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి సంపద కలుషితం కాకుండా చూడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని పకృతి వైద్య నిపుణులు డాక్టర్ అప్పారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కిడ్స్ కింగ్డమ్ గ్రామర్ ఉన్నత పాఠశాలలో ఉచిత మేఘ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాపారావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉన్న పాఠాలు కాకుండా పకృతి సంపద కలుషితం కాకుండా అవగాహన కల్పించాలని కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 500 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి కనుల అద్దాలు అందజేశామన్నారు. రాహుల్, ఎడ్యుకేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి, నేత్ర వైద్య వైద్యురాలు పల్లవి గుప్త రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవాని పాల్గొన్నారు.





## మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా రామాంజీగౌడ్

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** గరిడేపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా రాయినిగూడెం గ్రామ సర్పంచ్ గుండు రామాంజీగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా కటికం వేణు, ప్రధాన కార్యదర్శిగా బాణోతు అరుణ రమేష్, కోశాధికారిగా కుర్రి మహేష్, కార్యదర్శిగా కాచవరపు నర్సింహరావు, మండల సర్పంచుల ఫోరం అందరు కలిసి ఈ కమిటిని ఎన్నుకున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ ఎంపిపిలు పైడిమర్రి రంగనాథ్, పెండెం సుజాత శ్రీనివాస్, కటికం ఆశా రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతరామిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దూరి సందీప్, ఆరె కృష్ణారెడ్డి, పరమేష్ పాల్గొన్నారు.

## ఎక్సలెన్స్ ఇన్ టీచింగ్ అవార్డుకు ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలు జె.ప్రసన్న




**ప్రజాపక్షం/గరిడే పల్లి:** మండల పరిధిలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయురాలు జె.ప్రసన్నకుమారి విద్యారంగంలో ఆమె అందిస్తున్న విశిష్ట సేవలు, ఉత్తమ నాయకత్వం, బోదనా నైపుణ్యాలకు గానూ ఎమిటి యూనివర్శిటి ద్వారా ప్రతిష్టాత్మకమైన " ఎక్సలెన్స్ ఇన్ టీచింగ్ బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు"ను అందుకున్నారు. ఈ అవార్డుకు ఎమిటి యూనివర్శిటి వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ జె.రామచంద్రన్ ఘనంగా నిర్వహించిన అవార్డు ప్రధానం కార్యక్రమంలో అందజేశారు. డాక్టర్ రామచంద్రన్ మాట్లాడుతూ విద్యార్థి కేంద్రిత, విద్యా విధానాలు, వినూత్న బోధన పద్ధతులు, విద్యా ప్రమాణాల అభివృద్ధి, పాఠశాల పరిపాలనలో డాక్టర్ ప్రసన్నకుమారి సమర్ధవంతమైన నాయకత్వంలో తెలంగాణ మోడల్ స్కూల్, గడ్డిపల్లి విద్యా ఫలితాలు, సహపాఠ్య కార్యకలపాలు, క్రమశిక్షణ, సమాజంలో అనుసంధానంలో విశేషమైన ప్రగతిని సాధించిందని అన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ పురస్కారానికి ప్రవీణ్ ఎంపిక



**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 4500 మీసేవా కేంద్రాలలో అత్యున్నత, అత్యధిక సేవలను అందించిన సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన పద్మావతి మీసేవా కేంద్రం నిర్వాహకుడు కొదుమూరి ప్రవీణ్ ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్రస్థాయి ఎలెక్ట్రానిక్ సర్వీస్ డెలవరి (ఇఎస్‌డి) అధికారులు శనివారం అధికారికంగా ప్రకటించారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైద్రాబాద్‌లోని ఇఎస్‌డి ప్రధాన కార్యాలయంలో నిర్వహించనున్న వేడుకల్లో ప్రవీణ్ ఈ అవార్డును అందుకొనున్నాడు. ప్రజలకు మెరుగైన సేవలు, రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక సేవలను పారదర్శకంగా అందిస్తున్న ప్రవీణ్‌ను ఇతర మీసేవా కేంద్రాల నిర్వాహకులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ప్రవీణ్ రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక కావడం పట్ల మీసేవా ఆపరేటర్ల సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు మండవ వీరబాబు, గోట్టిపాటి శ్రీకాంత్, కుక్కడపు గురవయ్య, రాజు, యర్రభాతి ప్రసాద్, బుర్రా శంకర్, గంధం రాము, మీసేవా ఆపరేటర్లు పాల్గొన్నారు.

## మహాసభకు నాయకులు

**ప్రజాపక్షం/అర్వపల్లి** : హైదరాబాద్‌లోని ఆర్‌టిసి గార్డెన్‌లో 14వ అఖిల భారత మహిళా సమాఖ్య మహాసభకు మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం, అర్వపల్లి, రామన్నగూడెంతోపాటు పలు గ్రామాల నుండి మహిళలు తరలి వెళ్ళారు. అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఈదురు వీర పాపయ్య, సిపిఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీను, నాయకులు కొమ్ము విజయ్, శేఖర్, కొప్పోల్ సరోజన పాల్గొన్నారు.

## రథసప్తమి శోభాయాత్ర



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : రథ సప్తమి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని వేదాంత భజన మందిరం సీతారామచంద్రస్వామి దేవాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి ఆరాధన, భక్తులచే సామూహికంగా ఆదిత్య హృదయం పారాయణం, స్వామి వారికి అష్టోత్తర శతనామార్చన, మహానివేదన, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం సూర్య ప్రభ వాహనంపై స్వామివారి శోభాయాత్ర పట్టణంలో కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు రాచూరి వెంకటేశ్వర్లు, నకిరేకంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, గడ్డం వెంకన్న, గందూరి రమేష్, దంతాల సందీప్, అంతటి దినేష్, షీలా శంకర్ పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** జాతీయ ఓటర్ల దినోత్సవం ను పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో రెవెన్యూ, స్థానిక పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈవో నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ఓటు హక్కు మనందరి బాధ్యత అని దానిని నైతికంగా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ నరేందర్, ఆర్ఐ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, బిఎల్ఓలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జన చైతన్య అవార్డు పురస్కారం

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** ఆనాధల ఆకలికి,అత్యవసర రక్తదాననికి,ఊరులో ఓటర్ కీ నిజాయితీ నేర్పే చిరునామగా మారిన మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ధైద నాగరాజు కీ జనయేత్రి ఫండేషన్ వారు జన చైతన్య అవార్డును అందజేశారు.ఆదివారం మిర్యాలగూడలో నిర్వహించిన జనయేత్రి ఫండేషన్ ఆత్మీయ సమ్మేళనం కు ముఖ్య అతిధిలు మిర్యాలగూడ డి స్ పి రాజశేఖర్ రాజు, ప్రపంచ రికార్డ్ బ్లడ్ డోనర్ సంపత్ కుమార్,రాష్ట్రపతి అవార్డు గ్రహిత సజీదాఖాన్, సినీ హాస్య నటుడు సుమన్ శెట్టిలు విచ్చేసి జానయేత్రి వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షేరిప్ త మ సంస్థ ద్వారా డా ధైద నాగరాజు కీ శిల్డ్ తో సత్కరించారు. పలు స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు పాల్గొన్నారు.



# అక్రమార్కులకు అండగా బిఆర్ఎస్

**ప్రజాపక్షం/మోతె** : అధికారం అండతో బిఆర్ఎస్ పార్టీ అక్రమార్కులకు దోచిపెట్టి అమాయకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కర్ల రాజేష్ మృతికి కారణమైన స్కామ్‌తో సంబంధం కలిగిన బిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యాలు చేస్తూ ప్రతిష్టకు భంగం కలిగించి దొంగే దొంగ అన్న చందంగా ఉన్నదని ఏద్దేవా చేశారు. ప్రభుత్వం పేదలకు ఇచ్చే ముఖ్యమంత్రి సహాయ నిధి సొమ్మును అర్హులైన పేదలకు అందకుండా కొంత మంది అదే పేరుతో కోట్ల రూపాయలు కొల్లగొట్టిన మీరు మాకు నీతులు చెప్పడం మానుకోవాలని



హితవు పలికారు. మున్సిపాలిటి ఎన్నికల ముందు దళితులు గుర్తుకు వస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. సిఎంఆర్ఎఫ్ స్కామ్ అసలు సూత్రదారులను దాచిపెట్టి అమాయకులను బలిచేయడం సరైంది కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పి పుల్లారావు, గురువారెడ్డి, పులి ఈదయ్య, వెలుగు వీరన్న, కోల లింగయ్య, కొరిపల్లి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# రోగి ప్రాణాలను కాపాడిన యశోదా వైద్య బృందం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** అత్యాధునిక శస్త్రచికిత్స సదుపాయాలు,అనుభవజ్ఞులైన సర్జికల్ వైద్యులు, ఐసీయూ క్రిటికల్ కేర్ సేవలు యశోదా హాస్పిటల్స్ లోని అన్ని శాఖల్లో అందుబాటులో ఉన్నాయని మలక్‌పేట యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర పేర్కొన్నారు.ఆదివారం నల్లగొండ పట్టణంలోని మనోరమ హోటల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అత్యంత క్లిష్టమైన ప్యాంక్రియాస్, గ్యాస్ట్రోఇంటెస్టైనల్ శస్త్రచికిత్స అత్యవసర పరిస్థితులను కూడా సమర్థవంతంగా నిర్వహించగల సామర్థం యశోదా హాస్పిటల్స్‌కు ఉందని తెలిపారు. నల్లగొండ జిల్లా షాపల్లి కు చెందిన కె.ఉపేందర్ ఒక వారం రోజులుగా కళ్లలో పసుపు రంగు కనిపించడంతో సెప్టెంబర్ 6న యశోదా హాస్పిటల్‌లో చేరారని తెలిపారు.వైద్య పరీక్షలు ఆధునిక ఇమేజింగ్‌లో, ప్యాంక్రియాస్ తల భాగంలో పెద్ద గడ్డ ఉండటం వల్ల పిత్తనాళం ఒత్తిడికి గురై పిత్త రసం ప్రవాహం ఆగిపోయినట్లు నిర్ధారణ అయిందన్నారు. సకాలంలో గుర్తించి చికిత్స చేయకపోతే తీవ్రమైన ఇన్ఫెక్షన్లు, అవయవ వైఫల్యం,కొన్ని సందర్భాల్లో ప్రాణనష్టం కూడా సంభవించే అవకాశం ఉంటుందన్నారు.అన్ని సవాళ్లను అధిగమిస్తూ రోగి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడిందని శ్వాస సహాయం తగ్గించగలిగారని శరీర స్థితి స్థిరపడి సమన్వయంతో కూడిన వైద్య నిర్వహణ వల్ల రోగి కోలుకొని, అవసరమైన ఫాలోఅప్ సూచనలతో డిశ్చార్జ్ అయ్యారని వివరించారు.ఈవిలేకరుల సమావేశంలో డైరెక్టర్ గోరుకంటి పవన్,డాక్టర్ వెంకటేశ్ శ్రీపతి,ఏ.వాసు కిరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్దార్థ గణతంత్ర దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజైన జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. సర్వసత్తాక గణతంత్ర ప్రజాస్వామిక దేశంగా భారతదేశంలో రాజ్యాంగబద్ధ పాలనకు అంకురార్పణ జరిగిన 26 జనవరి తేదీన భారత పౌరులందరికి పండుగ రోజని అన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గౌరికుంట తండాలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా నైపుణ్యం సాధించాలని అన్నారు. ఈకార్యక్రమంలో గౌరికుంట తండా సర్పంచ్ రమావత్ దీప్లనాయక్, చందుసాద్ బావోజీ, బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు రమావత్ తులసిరాంనాయక్ పాల్గొన్నారు.





## క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/మునుగోడు:** రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన రజక వృత్తి దారుల సంఘం క్యాలెండర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రెవెల్లి అంజయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంఘం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో అధ్యక్షులు రెవెల్లి సాయిలు,పగిల్ల సైదులు,బీమనపల్లి కిరణ్,వట్టికోటి నరసింహ,సంఘపు శంకర్,రాజు పాల్గొన్నారు.

## క్రీడల్లో నైపుణ్యం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం సాధించాలని ఎంఈవో నాగేశ్వర్‌రావు అన్నారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతులు, సర్టిఫికేట్లను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందజేశారు. ఈకార్యక్రమంలో జన చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు షేక్ ఫయాజ్, శంకర్, నరసింహా, నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్** : ఇండ్లు లేని అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కెటి అన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు కప్పుల సాయి గృహ ప్రవేశ కార్యక్రమంలో వారు ప్రారంభించి మాట్లాడారు. రెండేళ్ళ కాంగ్రెస్ పాలనకు సర్పంచ్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే నిదర్శమన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా ఇదే ఫలితాలు రాబోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం జడ్పీహెచ్ఎస్ గోరంట్ల పాఠశాలకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ అన్నారు. ఆదివారం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఆయన పట్టణంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడవపద్దని, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, కారు ప్రయాణీకులు సీట్ బెల్ట్ పెట్టుకోని ప్రయాణించాలని కోరారు. అదేవిధంగా యువత మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు, గంజాయికి దూరంగా ఉండాలని కోరారు.

## ఆదిత్య హృదయ పారాయణ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : రథసప్తమిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక ఆదిత్య హృదయ పారాయణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆదిత్య హృదయం చదువాలని మానసిక, శారీరక ఆరోగ్యం సూర్య భగవానుడి ద్వారా పొందుతామని తెలిపారు. పూర్వం ప్రతి ఒక్కరూ తెల్లవారుజామున సూర్య ఉపాసన చేసే వారని గుర్తు చేశారు. ఆండాల్‌గోష్టి, వికాస తరంగిణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కడుపు నొప్పి తాళలేక మహిళ మృతి



**ప్రజాపక్షం/అర్వపల్లి** : కడుపునొప్పి తాళలేక గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని కాసర్లపహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ ఈట సైదులు తెలిపిన వివరాల ప్రకారం కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన కొరివి రాములమ్మ (45) గత కొంతకా లంగా కడుపు నొప్పితో బాధపడుతున్నది. ఎన్నో ఆసుపత్రుల్లో చికిత్స అందించినా నయం కాకపోవడంతో విసిగిచెంది రాములమ్మ సంక్రాంతి పండుగ రోజున గడ్డి మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన సూర్యాపేట జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స నిమిత్తం నార్కెట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు వివరించారు. మృతురాలి కొడుకు సాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## విగ్రహ ప్రతిష్ట

**ప్రజాపక్షం/నకిరేకల్** : మండల పరిధిలోని నెల్లిబండ గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి,ముత్యాలమ్మ, కోటమైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆగ్రామ సర్పంచ్ ఆడెపు రాఘవులు,నాయకులు చౌగోని శ్రీనివాస్,గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగు టీచర్‌ని వెంటనే నియమించాలి

**ప్రజాపక్షం/మునుగోడు** : మండలంలోని పలివెల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు టీచర్‌ని వెంటనే నియమించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ కోరారు. ఆదివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నవంబర్ నుండి ఇప్పటివరకు తెలుగు టీచర్ లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పదవ తరగతి విద్యార్థులకు మార్చి నెలలో ఎగ్జామ్స్ దగ్గర పడుతున్నందున విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వెంటనే తెలుగు టీచర్‌ని నియమించాలని కోరారు.

## సభ్యత్వం కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కార్మికులందరు సంక్షేమ బోర్డులో సభ్యత్వం కలిగి ఉండాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. ఆదివారం స్థానిక బిల్డింగ్ పెయింటింగ్ అడ్డా వద్ద సుందర్ నగర్‌కు చెందిన పెయింటర్ యాట కలమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం, నిత్యావసర వస్తువులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం బలమైన పోరాటాలు చేయాలన్నారు. కార్యక్రమంలో రాగిరెడ్డి మంగారెడ్డి, బిఎం.నాయుడు, యాదగిరి, మంద రాజు, పాసా, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని నేరళ్లపల్లి గ్రామంలో పొగాకు నగేష్ పూరి గుడిసె విద్యుత్ షాక్ కు గురై పూర్తిగా దగ్ధమైన విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బచ్చనబోయిన నగేష్ సంఘటన స్థలానికి చేరుకొని ఆదివారం బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు రూ.5వేలు నగదు తక్షణ సాయం కింద అందించారు. అదేవిధంగా దామెర గ్రామానికి చెందిన బచ్చనబోయిన మల్లమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందింది విషయం తెలుసుకుని,మృతుని కుటుంబ సభ్యులనుపరామర్శించి మనోధైర్యం కల్పించి అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ దామెర యాదగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీఎన్ చారి,బచ్చనబోయిన రవి,రమేష్,పూదరి మదార్,బత్తుల వెంకటయ్య, కడారి పెద్దులు వార్డు సభ్యులు పూదరి సైదులు, దామెర చంటి రాఖీ,పోలే నర్సింహా,గడగోని వెంకటేష్,బచ్చనబోయిన,నగేష్ పాల్గొన్నారు.



# ఉత్తమ్ జోలికోస్తే ఖబడ్దార్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు నియోజకవర్గంలో రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయని మల్లయ్యయాదవ్ వైఖరిని నిరసిస్తూ ఆదివారం హుజూర్‌నగర్ పట్టణ కేంద్రంలో రణరంగంగా మారింది. నిరసన జ్వాలలు హుజూర్‌నగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్ గౌడ్ పిలుపు మేరకు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో ఇందిర గాంధీ చౌక్ వద్దకు చేరుకున్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉత్తమ్ అభిమానులు పాల్గొని మల్లయ్యయాదవ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సైదులునాయక్, శీలం చిరంజీవి, నకిరేకంటి సతీష్, లచ్చమళ్ల హరిష్, లక్ష్మ ణ్, చెన్నగాని వెంకన్న, జగన్, గుండు అశోక్, బంటు సైదులు, కందుల వినోద్, దాసు, గోపి, రంగా, నాగరాజు పాల్గొన్నారు.

# శిరీష మిత్రుల జ్ఞాపకాల హరివిల్లు




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : కాలం వెనక్కి వెళ్ళింది ముప్పై ఐదేళ్ల నాటి జ్ఞాపకాలు మళ్ళీ చిగురించాయి. ఒకప్పుడు బడి బ్యాగులతో అల్లరి చేసిన ఆ చిచ్చరపిడుగులు, ఇప్పుడు సమాజంలో ఉన్నత స్థానాల్లో స్థిరపడి, జుట్టు నెరిసినా మనసు మాత్రం మళ్ళీ బాల్యంలోకి వెళ్ళిపోయింది. సూర్యాపేట పట్టణంలోని శిరీష విద్యానికేతన్ పూర్వ విద్యార్థులు పట్టణంలోని విజయ్ బ్యాంకెట్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కనులపండుగగా సాగింది. ఖండంతరాల గ్యాప్‌ను చెరపేసిన స్నేహం ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు శ్రీనివాస్. వృత్తిరీత్యా ఆస్ట్రేలియాలో స్థిరపడిన ఆయన కేవలం తన చిన్ననాటి మిత్రులను కలుసుకోవాలనే తపనతో కార్యక్రమానికి హాజరుకావడం ఆశ్చర్యపరిచింది. దేశం ఏదైనా, హోదా ఏదైనా నా స్నేహితుల మధ్య నేను మళ్ళీ ఆనాటి 10వ తరగతి శ్రీనునే అని ఆయన బావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గ అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** : మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం ఈనెల 29వ తేదీ నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు ఏనుగు సుగంధిని సురేందర్ రెడ్డి దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 29న ఉత్సవాలు ప్రారంభిస్తామని 30న అమ్మవారికి కుంకుమార్చన హోమాలు, 31న చండీ హోమం ఊయల సేవ, ఫిబ్రవరి 1న బండ్లు బోనాలు అమ్మవారి సేవ జరుగుతాయని ఎక్కువ స్థాయిలో భక్తులు హాజరై ఉత్సవాలను దిగ్విజయం చేయాలని కోరారు. గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి మాట్లాడుతూ ఉత్సవాలకు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి, ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పండితులు జనగాం చంద్రశేఖర్ శాస్త్రి, మాజీ జెడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, బిజేపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

# ఆలేరు మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం



**ప్రజాపక్షం/ఆలేరు** : ఆలేరు మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం ఆదివారం స్థానిక ఆర్యవైశ్య భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అన్నగారి శ్రీనివాస్ హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పసునూరు వీరేశం ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో సుమారు పది శాతం ఆర్యవైశ్యులు ఉన్నప్పటికీ, రాజకీయ పార్టీలలో, శాసనసభల్లో, అలాగే నామినేటెడ్ పదవుల్లో ఆర్యవైశ్యులకు తగిన ప్రాతినిధ్యం లభించకపోవడం శోచనీయమని అన్నారు. వాసవి క్లబ్, ఇతర సేవా సంస్థల ద్వారా ఆర్యవైశ్యులు రాష్ట్రంలోనే కాకుండా దేశంలో, 16 విదేశాలలో కూడా విశేషమైన సమాజ సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా నాగబండి మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా హరిత వెంకటేష్, కోశాధికారిగా కస్తూరి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా జిల్లా శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా పసుపునూరు వీరేశం, సొల్లేటి ప్రకాశం, సముద్రాల సత్యం, గంతే అంజయ్య, గంప కృష్ణ, గంగిశెట్టి వీరేశం, నంగునూరు సురేష్లను ఎన్నుకున్నారు. మిగిలిన కార్యవర్గ సభ్యులతో కూడా పసునూరు వీరేశం ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు ఐడియా శ్రీనివాస్, స్వరాభి సంతోష్, పడకంటి సందీప్, సముద్రాల కల్పన, మురారి శెట్టి వెంకటేష్, నీళ్ల రామన్న, మంచన మల్లేశం, గార్లపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఐమాక్స్ లైట్ల ఏర్పాటు

**ప్రజాపక్షం/అర్వపల్లి** : మండల కేంద్రంలోని శ్రీయోగానంద లక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో ఆలయంలో ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేసినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దరూర్ యోగానంద చార్యులు తెలిపారు. ఆలయ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ చేతుల మీదుగా ప్రారంభించారు. త్వరలో జరగనున్న శ్రీయోగానంద లక్ష్మి నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా లైట్లు ఏర్పాటు చేసినందుకు ఎంపికి ఆలయ కమిటి, నాయకులు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ శ్రీనివాస్ గౌడ్, మోరపాక సత్యం, శిగ నసీర్ గౌడ్, జెర్రిపోతుల సోమయ్య, బీరవోలు శ్రీధర్ రెడ్డి, పెసర సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ స్వామి దేవాలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామంలో శివ భక్తమార్కండేయ స్వామి దేవాలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు , శ్రీ భద్రావతి భావనాఋషి కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాసరెడ్డి, నాయకులు కూనూరు ముత్తయ్య, ఎడ్ల నరేందర్ రెడ్డి, లక్ష్మ య్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/ఆలేరు** : ఆలేరు పట్టణంలోని విశ్వభారతి ఉన్నత పాఠశాలలో 2004/2005 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న సహపాఠులు పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా సమయాన్ని గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొప్పుల బాపురెడ్డి, ఉపాధ్యాయులు రమాదేవి, బుచ్చిరెడ్డి, సత్యనారాయణ, ఉపేందర్, శ్రీను, శ్రీదేవి, నలిని, ఉమా శేఖర్, సుజాత, లక్ష్మి తదితరులు పూర్వ విద్యార్థులను ఆశీర్వదిస్తూ, వారు జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శివరాత్రి ప్రదీప్, బేతి మహేందర్, శీను, యాటకిషోర్, బొడ్డు గౌతమ్, సుధాకర్, నరేష్, అరుణ కిరణం, అనురాధ, షబానా బేగం, స్వాతి, రజిని ప్రియతో పాటు ఇతర విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే లక్ష్యం

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండల పరిధిలోని రాజ్యాతండా సర్పంచ్ రమావత్ బుజ్జి చందూలాల్ అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామాభివృద్ధి లక్ష్యంగా పలు అభివృద్ధి పనులకు తీర్మానం చేశారు. గ్రామ కార్యదర్శి కార్యదర్శి శ్రీను,ఉపసర్పంచ్ రమావత్ రమేష్ పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని దామెర గ్రామంలో సాగర్ నీటి పైపు లైన్ పగిలి గ్రామస్తులంతా కలుషితమైన నీటిని తాగుతున్నారని,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న విషయం దామెర గ్రామ సర్పంచ్ దామెర శోభా సహదేవ్ ఈఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్‌కు తెలియజేశారు.వారు వెంటనే స్పందించి పైపులైన్ మార్పిడి కొంత మేరకు తన వంతుగా 81,295 రూపాయల చెక్కును ఆదివారం సర్పంచ్‌కు అందజేశారు. అనంతరం సర్పంచ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్,ఫౌండేషన్ సభ్యులు తల్లోజు ప్రవీణ్ చారి, పానుగంటి మహేష్ గౌడ్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## రూ.20,000 ఆర్థిక సహకారం



**ప్రజాపక్షం/మోత్కూర్ :** మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో కోతల బెడద నివారించేందుకు గ్రామ సర్పంచ్ జిట్ట సైదులు, ఉపసర్పంచ్ బండ పెద్ద లింగయ్య, వార్డ్ మెంబర్లు సొంత ఖర్చులతో గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న కోతల బెడద నుండి గ్రామాన్ని రక్షించేందుకు వారితోపాటు గ్రామంలో పెద్దల సహకారంతో కోతులను పట్టించినందుకు చేస్తున్న కృషిని అభినందిస్తూ ఆదివారం పొడిచేడు గ్రామ ట్రాక్టర్స్ ఓనర్స్ యూనియన్ నుండి గ్రామ సర్పంచ్ కోరిక మేరకు ట్రాక్టర్స్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులు కాసార్ల లచ్చయ్య, ఉపాధ్యక్షులు జిట్ట ఆంజనేయులు రూ.20,000 నగదు ఆర్థిక సహకారం అందజేశారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/తుర్కపల్లి :**తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో తమతో కలిసి 10వ తరగతి (2011 /2012 విద్యా సంవత్సరం) చదువుకున్న విద్యార్థిని తొలిచుక్క స్వరూప, భర్త గొర్రెగోట్టు రవి ఇటీవల అకాల మరణం చెందాడు. వారి మృతి పట్ల పూర్వ విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతి చెంది, సంతాపం వ్యక్తం చేశారు. ఈ విషాదకర ఘటనతో తీవ్రంగా నష్టపోయిన తమ తోటి విద్యార్థినికి అండగా నిలవాలని ఆమెకు మనోధైర్యం కలిగించేలా పూర్వ విద్యార్థులు ఐక్యంగా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా అందరి సహకారంతో సేకరించిన రూ.34,500 నగదు సహాయాన్ని ఆమెకు అందజేశారు.



# ప్రజాస్వామ్యానికి పునాది ఓటర్లు






**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** ప్రజాస్వామ్యానికి పునాది ఓటర్లు అని సమాచార హక్కు పరిరక్షణ సమితి,ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.మారం వెంకటరమణా రెడ్డి,డాక్టర్ మురళీనాయక్,సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీహరి,మర్రి గణేష్ రాజు,శివశంకర్,చిన్న మహేష్, చక్రవర్తి,మురళి తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/చండూరు:** ప్రజాస్వామ్యానికి పునాధి పునాది ఓటర్లు అని సమాచార హక్కు పరిరక్షణ సమితి,ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎన్ ఏస్ ఏస్ ప్రోగ్రామ్ కోర్డినేటర్ డాక్టర్ మారం వెంకట రమణారెడ్డి, డాక్టర్ మురళీ నాయక్ , సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీహరి, మర్రి గణేష్ రాజు, శివశంకర్ , చిన్న మహేస్, చక్రవర్తి, మురళి పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/ఆలేరు :** 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం ఆలేరు పట్టణంలో అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. మై ఇండియా, మై ఓట్ అనే నినాదాలతో పట్టణంలోని జాతీయ రహదారిపై అవగాహన ర్యాలీ నిర్వహించగా, పెద్ద సంఖ్యలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించి ప్రజల్లో ఓటు హక్కుపై చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో ఆలేరు నియోజకవర్గంలో అత్యధిక పురోగతి సాధించిన స్థానిక బీఎల్ఓలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్లు ఉపేందర్, అశోక్, ఆర్ఐలు పూర్ణచందర్ రావు, భద్రయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** జాతీయ ఓటర్స్‌డే సందర్భంగా పట్టణంలో ర్యాలీ ని నిర్వహించారు.ఆదివారం 16వ జాతీయ ఓటర్స్‌డే దినోత్సవం సందర్భంగా మండలం కేంద్రంలో తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వర్ రావ్ ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ కార్యాలయం సిబ్బంది,ఓటర్లు తో తహసిల్దార్ కార్యాలయం నుండి నార్కట్ పల్లి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం అక్కడ ఉన్న ఓటర్లు,సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.ఈకార్యక్రములో ఏఎస్ఐ వి.వెంకటేశ్వర్లు, ఆర్ఐ కెవి తరుణ్,ఏఆర్ఐ భవాని,సీనియర్ సహాయకులు యాదయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** :నా భారతదేశం నాఓటు థీమ్‌తో నేషనల్ ఓటర్స్ డే ర్యాలీ తో ఎన్‌జి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ వాలంటీర్స్ జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగార్జున ప్రభుత్వ కళాశాల (అటానమస్)ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో సర్పంచ్ బక్క ఎల్లమ్మ అధ్యక్షతన దొరేపల్లి గ్రామంలో నేషనల్ ఓటర్స్ డే అవగాహన ర్యాలీ నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య,గ్రామ యువకుడు రాజశేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# విద్యార్థులకు ఎన్సీసీ 'ఏ' సర్టిఫికెట్‌ల పంపిణీ




**ప్రజాపక్షం/ఆలేరు :** క్రమశిక్షణతోనే దేశం అభివృద్ధి సాధిస్తుందని ఆర్మీ అధికారులు న్యాయం సుబేదార్ ఎం.మారుతి అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని స్థానిక జడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తెలంగాణ ఎన్సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఎన్సీసీ ఆర్మీ వింగ్ 'ఏ' సర్టిఫికెట్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు ఆలేరు, పోచన్నపేట, దేవరుప్పల ఉన్నత పాఠశాలల కాడెట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్మీ అధికారులు నాయబ్ సుబేదార్ మగ్దుం మారుతి, మూర్తి, ఉమేశ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి అలవరచుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ పరీక్షలను ప్రైసైడింగ్ అధికారి దూడల వెంకటేశ్, ఫస్ట్ ఆఫీసర్ బాలారెడ్డి, థర్డ్ ఆఫీసర్ కృష్ణ, సిటీవో నాగేందర్ ఆధ్వర్యంలో నిర్వహించగా, వరంగల్ ఎన్సీసీ బెటాలియన్ అధికారులు, సీనియర్ కాడెట్లు వినయ్, మనోజ్, శ్రీరామ్, శ్రీశాంత్, భరత్, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామ దైవం పెద్దమ్మ దేవాలయం ఎంతో పవిత్రతో కూడుకున్న దేవాలయం. ఈ ఆలయం వద్ద అపరిచిత వ్యక్తులు మద్యం సేవించడం, మాంసం తీసుకురావడం వంటి అపవిత్ర పనులు చేస్తున్నారు. అలాంటి వాటికి అవకాశం లేకుండా ఉండడానికి 4వ వార్డు సభ్యులు, బొమ్మారపు రామక్రిష్ణ రూ.32,000లతో దేవాలయం చుట్టూ సేఫ్టీ రాడ్ గ్రిల్స్ వేయించడం కోసం ఆర్థిక సహాయం చేశారు. ఆదివారం గ్రామంలో సామాజిక



వేత్త డా.ర్యాకల శ్రీనివాస్ చేతులమీదుగా వెల్డర్‌కు పని బాధ్యత అప్పగించారు. ఈ కార్యక్రమంలో పండుగ రమేష్, కోట మధు, గుండెగల్ల మహేష్, గుండెగల్ల రాజు, పండుగ నిఖిల్ పాల్గొన్నారు.



## రామలింగేశ్వరుడి కల్యాణానికి సర్వం సిద్ధం

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రథసప్తని పునస్కరించుకొని పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కార్యక్రమంలో అంగరంగ వైభవంగా నిర్వహించుటకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రత్యేక ఏర్పాట్లను జాగ్రత్తలను చేపట్టారు. ట్రాఫిక్ ఆంక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నారు.గుట్ట ప్రాంతంలో అపరిశుభ్రత నెలకొనకుండా ఎప్పటికప్పుడు శుద్ధి చేపడుతు పరిశుభ్రత కార్యక్రమాలను చేపడుతున్నారు.స్వామివారి కల్యాణం మండపం ప్రత్యేక ఏర్పాట్లు పూలతో కళ్యాణమండపాన్ని అందంగా రకరకాల పూలతో అలంకరించారు.కళ్యాణాన్ని వీక్షించే భక్తులకు ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. కళ్యాణ ఘట్టాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అధికారులు పూర్తి చేశారు.

## లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని తుర్కపల్లి మండలంలోని ఇబ్రాహింపురం గ్రామంలో లక్ష్మి నరసింహస్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి ఉత్సవమూర్తులను కళ్యాణ మండపంలో అలంకరించి వేద మంత్రాలతో పురోహితులు కళ్యాణ తంతును జరిపించారు. లక్ష్మి నరసింహస్వామి గుట్టపైన జరిగిన కళ్యాణంలో నిర్వహకులు, భక్తులు, గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. ఈ కళ్యాణంలో గ్రామ సర్పంచ్ మన్నెపు రజిత తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ నాగాయపల్లి శివరాములు, వార్డుమెంబర్లు, గ్రామస్థులు బూరుగు ఉమ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## సూర్య నమస్కారాలు శక్తివంతమైనవి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్య నమస్కారాలు ఎంతో శక్తివంతమైనవని వాటిని యోగ సాధనగా సాధన చేయడంతో ద్వారా సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని ప్రముఖ యోగా గురువు చాడ పాపిరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రంలో రథసప్తమి సందర్భంగా 108 సార్లు సూర్య నమస్కారాలతో కూడిన యోగాను నిర్వహించారు. సూర్య నమస్కారాల సాధనతో చేసిన యోగ మరింత శక్తివంతంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కడారి సరళ, మల్లారెడ్డి, శ్రీనివాస్, సుధాకర్, సుదర్శన్ రెడ్డి, శ్రీదేవి పాల్గొన్నారు.

## సంఘబంధం బిల్డింగ్‌కు భూమి విరాళం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని మల్కాపూర్ గ్రామంలో సంఘ బంధం బిల్డింగ్ నిర్మాణానికి స్థలం కొరకు చెరుకు తోట నరేందర్ రావును కలిసి, తమకు ఒక గుంట భూమి ఇవ్వాలని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబెర్లు, మహిళా సంఘం సభ్యులు అడగడంతో వెంటనే స్పందించి, స్వచ్ఛందంగా పెద్ద మనసుతో 127 గజాల భూమిని విరాళం ఇవ్వడం జరిగిందని, మల్కాపురం గ్రామ ప్రజల తరుపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సర్పంచ్ సోన్నాయిల రఘు, పాలకవర్గం తరుపున తెలిపారు.

